క్లుప్తంగా

పేదల సంక్షేమమే జగనన్న ధ్యేయం


మాట్లాడుతున్న బాలదుర్గా నాగమల్లేశ్వరరావు

వీరవాసరం: బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటు పడే వ్యక్తి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు చెప్పారు. మడుగు పోలవరంలో గురువారం నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన విషయాన్ని మేనిఫెస్టో చూపిస్తూ వివరించి, మళ్లీ జగనన్నని సీఎంగా చేసుకోవాలని చెప్పే అద్భుత కార్యక్రమమే వై ఏపీ నీడ్స్ జగన్ అన్నారు. మడుగుపోలవరం సచివాలయ పరిధిలో రూ.20కోట్ల అభివృద్ధి, సంక్షేమం జరిగిందని వివరించారు. అనంతరం సచివాలయం వద్ద వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. సర్పంచ్ పరమేశ్వరరావు, జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్‌కుమార్, పార్టీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, గొలగాని సత్యనారాయణ పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకకు పీవీఎల్‌కు ఆహ్వానం

ఉండి: యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఉండిలో డిసెంబర్ 14న క్రిస్మస్ వేడుకలు నిర్వహించనున్నట్లు మండల కమిటీ నాయకులు తెలిపారు. ఈ వేడుకల్లో పాల్గొనాలంటూ డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజును గురువారం నాయకులు ఉండిలో కలిసి ఆహ్వానించారు. యూపీఎఫ్ మండల గౌరవాధ్యక్షుడు డాక్టర్ ఈలి డేవిడ్‌మార్క్, అధ్యక్షుడు ఎస్ వరదానం, కార్యదర్శి ఏలీషారావు, సంయుక్త కార్యదర్శి నీతిపూడి యోహాను పాల్గొన్నారు.

క్యాంపస్ సెలక్షన్స్‌లో ఉద్యోగాలు

భీమవరం: పట్టణంలోని ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఐబీఎం సాఫ్ట్‌వేర్ సంస్థ నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్స్‌లో రూ.12 లక్షల వార్షిక వేతనంతో ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ కేవీ మురళీకృష్ణంరాజు చెప్పారు. గురువారం ఉద్యోగాలకు ఎంపికైన కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ బిజినెస్ సిస్టమ్స్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు ఏకుల సాత్విక, మద్దుల కీర్తనలను కళాశాల యాజమాన్యం అభినందించింది. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిషాంతవర్మ, డైరెక్టర్ ఎం.జగపతిరాజు, కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ డీన్ కేఆర్ సత్యనారాయణ, వి.చంద్రశేఖర్, బీహెచ్ వీఎస్ రామకృష్ణంరాజు విద్యార్థులను అభినందించారు.

ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ

భీమవరం: ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, నీతి, నిజాయతీలతో ఓటు వేసినపుడే స్వచ్ఛమైన పాలన పొందవచ్చని భీమవరం తహసీల్దార్ వై.రవికుమార్ అన్నారు. భీమవరం కేజీఆర్ఎల్ కళాశాలలో గురువారం ఓటు హక్కు వినియోగం, ఓటు నమోదుపై అవగాహనా ర్యాలీ నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రధానంగా విద్యార్థులు ఓటుపై అవగాహన కలిగి ఉండటమేగాక గ్రామీణ ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మెంటే హరనాథ్‌బాబు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన వారంతా ఓటు నమోదు చేయించుకోవడం నైతిక బాధ్యతన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఐ.శ్రీరామచంద్రమూర్తి, గంగాధర్, సత్యనారాయణ, సుధాకర్, ఆర్ఐ మూర్తి పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో కేసుల రాజీకి అవకాశం

భీమవరం: కేసులను రాజీ చేసుకోవడం ద్వారా డిసెంబర్ 9వ తేదీన నిర్వహించే లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలని రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి డి.ధనరాజు కోరారు. గురువారం పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో నిర్వహించిన సమావేశంలో జడ్జి మాట్లాడారు. రాజీ పడదగిన క్రిమినల్, ఎక్సైజ్, చెక్కు బౌన్స్ కేసుల్లో సమన్యాయం జరిగేలా కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. లోక్ అదాలత్‌లో మనోవర్తి, భూతగదాలు, ఎక్సైజ్ కేసులు కూడా రాజీ చేసుకునే అవకాశం ఉందని, న్యాయవాదులను సంప్రదించాలని సూచించారు.

నాగిడిపాలెంలో 'వికసిత్ భారత్'

భీమవరం అర్బన్: కేంద్ర ప్రభుత్వ పథకాలను చిట్టచివరి ఆవాస లబ్ధిదారులకు చేరేలా చూడాలని డీపీఓ జీవీకే మల్లికార్జునరావు అన్నారు. నాగిడిపాలెంలో గురువారం సర్పంచ్ నాగిడి దుర్గాభవాని అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. డీపీఓ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రతి గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. అర్హులైన లబ్ధిదారులకు పథకాలు నూరుశాతం అందించడమే లక్ష్యమన్నారు. అనంతరం వివిధ స్టాల్స్‌ను పరిశీలించారు. హౌసింగ్ శాఖ అధికారి ఆర్సీ ఆనంద్‌కుమార్, డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ డి.మహేశ్వరరావు, డీఎస్‌వో సరోజ, జిల్లా ఐసీడీఎస్ అధికారిణి బి.సుజాతా రాణి పాల్గొన్నారు.

సంక్షేమ పాలన జగన్‌కే సాధ్యం

- డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు
- ఉత్సాహంగా 'వై ఏపీ నీడ్స్ జగన్'

కాళ్ల: రాష్ట్రంలో పేదల అభివృద్ధి కోసం ఆలోచించేది సీఎం వైఎస్ జగన్ మాత్రమేనని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని ఏలూరుపాడు–2 సచివాలయం పరిధిలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పీవీఎల్ ముందుగా గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలతో కూడిన డిజిటల్ బోర్డ్‌ను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. సంక్షేమ పథకాలు సైతం మహిళల పేరున వారి ఖాతాలో జమ చేస్తూ కుటుంబంలో వారికి ప్రత్యేక స్థానం కల్పిస్తున్నారన్నారు. వృద్ధులు సైతం సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వ కార్యాలయాలు, నాయకుల చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా వలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి సంక్షేమ పథకాలను వారి ఇళ్లకు తీసుకెళ్లి అందజేస్తున్నారన్నారు. చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో ఇలా ఏనాడైనా ప్రజలకు సంక్షేమ పథకాలు వారి ఖాతాల్లో జమ చేశారా అని గ్రహించాలన్నారు. దేశంలోనే ఈ విధంగా సంక్షేమ పథకాల అందించిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఒక్కరేనన్నారు. సంక్షేమ పథకాలు అమలు కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌ను గెలిపించాలని కోరారు. సచివాలయం పరిధిలో పరిధిలో రూ.19 కోట్ల అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపంలో అందించడం జరిగిందని స్పష్టం చేశారు. మరలా ఇటువంటి అభివృద్ధి జరగాలంటే ముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్ జగన్ రావాలని, నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరాలన్నారు. గ్రామంలో ఒక్క సచివాలయ పరిధిలోనే రూ.19 కోట్లు అందించారంటే ఈ విషయాన్ని ప్రజలంతా ఆలోచించాలన్నారు. కోపల్లె సొసైటీ అధ్యక్షుడు వేగేశ్న జయరామకృష్ణంరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో పేదల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజును భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామం ప్రధాన సెంటర్‌లో వైఎస్సార్ సీపీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, మండల కన్వీనర్ గణేష్న రాంబాబు, సర్పంచ్ భూపతిరాజు జగ్గరాజు, ఎంపీటీసీ సభ్యులు చిన్నాపరపు రాంబాబు, మంతెన రామకృష్ణంరాజు, దాట్ల బాపిరాజు, బండ్రెడ్డి ఆది, సుబ్బయ్య, పడమట సతీష్ పాల్గొన్నారు.


ఏలూరుపాడులో సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభిస్తున్న పీవీఎల్


పెన్నాడలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ చంటిరాజు

అన్ని వర్గాల అభ్యున్నతికి జగన్ కృషి

పాలకోడేరు: అన్ని వర్గాల అభ్యున్నతికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పాటుపడుతోందని ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు అన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం పెన్నాడ సచివాలయం–1లో గురువారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ చంటిరాజు సంక్షే పథకాలు అభివృద్ధి డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షురాల కటిక శ్రీదేవి, సర్పంచ్ చిల్లా అనూష ఆధ్వర్యంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాటాడుతూ సంక్షేమ పాలన అందిస్తున్న జగన్ ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. ఎన్నికలు లేనప్పుడు కూడా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఇంటింటికి గడప గడపకు తిరిగి సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారానికి నిధులు కేటాయిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్రానికి అవసరం అన్నారు. ఎవరైనా అనారోగ్యానికి గురైతే ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఖరీదైన వైద్యం అందిస్తున్న జగన్ రాష్ట్రానికి అవసరం అన్నారు. క్యాన్సర్, డయాలసిస్ రోగులకు ప్రతి నెలా పింఛను అందిస్తూ పెద్ద కొడుకులా జగన్ అండగా నిలుస్తున్నారన్నారు. పెన్షన్ సొమ్మును జీతం లాగా ప్రతి నెలా ఒకటో తేదీన సూర్యోదయానికి ముందే ఇంటికి పంపిస్తున్న జగన్ రాష్ట్రానికి అవసరం అని చంటిరాజు స్పష్టం చేశారు. అందుకే రాబోయే ఎన్నికల్లో మళ్లీ జగనన్ననే గెలిపించుకుందాం అన్నారు. మంతెన సుబ్రహ్మణ్యంరాజు, గొట్టుముక్కల గోపాలకృష్ణంరాజు, కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు, భూపతిరాజు వంశీకృష్ణంరాజు, దెందుకూరి వెంకటరాజు, ఇంటి బాబులు, నాగలక్ష్మి, వైస్ ఎంపీపీలు సోడదాసి నరేష్, ఆదాడ లక్ష్మీ తులసి, ఎంపీటీసీ ఆరేపల్లి పెద వెంకటస్వామి, గరగపర్రు అబ్లు, పాలా రాధాకృష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధి కావాలంటే మళ్లీ జగనన్నే రావాలి

ఆకివీడు: అభివృద్ధి, సంక్షేమం కోసం ఏపీకి మళ్లీ జగనే కావాలని ప్రజలు కోరుకుంటున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు చెప్పారు. పెదకాపవరంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా సచివాలయం వద్ద అభివృద్ధి డిజిటల్ బోర్డును పీవీఎల్ ఆవిష్కరించి, గ్రామ ప్రధాన కూడలిలో పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం సభలో పీవీఎల్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు గత నాలుగున్నరేళ్లుగా సమర్థవంతంగా కొనసాగిస్తున్నారన్నారు. సంక్షేమంతో ప్రజల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడ్డాయన్నారు. పేదలు లక్షాధికారులయ్యారన్నారు. అనంతరం పేదలకు హెల్త్‌కార్డుల్ని పంపిణీ చేశారు. హెల్త్‌కార్డుల ద్వారా ప్రవేటు ఆసుపత్రుల్లో రూ.50 వేల వరకు ఉచితంగా వైద్యం చేయించుకోవచ్చన్నారు. కార్యక్రమానికి సర్పంచ్ ఊసల బేబీ స్నేతు అధ్యక్షత వహించగా జెడ్పీటీసీ సభ్యులు వేగేశ్న వెంకట్రాజు, ఎంపీపీ కఠారి జయలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు అన్యం కృష్ణ, గ్రామ అధ్యక్షులు అధ్యక్షులు కఠారి రామకృష్ణ (రాము), జేసీఏ కన్వీనర్ పుప్పాల పండు, రూరల్ బ్యాంక్ డైరెక్టర్ మందలంక జాన్ వెస్లీ పాల్గొన్నారు.

నిరుపేదకు అన్నీ తానై నిలిచిన జగన్

ఉండి: ప్రతి నిరుపేదకూ అన్నీ తానై నిలిచి వారి అభివృద్ధికి అండగా నిలుస్తున్న సీఎం వైఎస్ జగన్ ఒక్కరేనని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ సభ్యులు రణస్థుల కనకదుర్గ, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు అన్నారు. గురువారం ఎన్నార్పీ అగ్రహారం సచివాలయంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని సర్పంచ్ సూరవరపు కనకదుర్గ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాటే వేదంగా మ్యానిఫెస్టో పవిత్ర గ్రంథంగా భావించిన మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తానని చెప్పిన ప్రతి దానిని చేసి చూపించారన్నారు. అందుకే ప్రతి నిరుపేద వారి అర్హతను బట్టి రూ.3 నుండి రూ.5 లక్షల వరకు లబ్ధిపొందారన్నారు. ఎంపీటీసీ మున్నలూరి సువర్ణలక్ష్మి, పార్టీ గ్రామ అధ్యక్షుడు విప్పర్తి మాణిక్యాలరావు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యేడిద వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ కడలి సత్యనారాయణ, గలావిల్లి ధనుంజయ, మునుకోలు సింహాచలం, కాటి నాగేశ్వరరావు, మున్నలూరి శ్రీనివాస్, బులుసు రామకృష్ణ, పిన్నింటి రాము, చీర రాజారావు, జిల్లెళ్ల నిర్మలకుమారి, బేతాళ పుష్ప, కరిమెరక శివనాగరాజు, గుండాబత్తుల సుబ్బారావు పాల్గొన్నారు.

జగనన్నే మళ్లీ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు

భీమవరం (ప్రకాశం చౌక్): రాష్ట్రానికి మళ్లీ జగనన్నే సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కోడే యుంగధర్ అన్నారు. గురువారం భీమవరం 7వ వార్డులో రాష్ట్రానికి 'మళ్లీ జగన్ ఎందుకు కావాలి' కార్యక్రమం వార్డు ఇన్‌చార్జి వాసర్ల ముత్యాలరావు ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా వార్డులో పార్టీ నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో భోగయ్య, నాగేశ్వరరావు, యుగంధర్ మాట్లాడుతూ ప్రజలకే సంక్షేమ పథకాలతో మేలు చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. జగనన్న పాలనలో ప్రతి కుటుంబానికి రూ.50 వేలు నుంచి రూ.లక్ష వరకు మేలు జరిగిందన్నారు. పథకాలతో పాటు పేదల ఆరోగ్యానికి కూడా అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కిందని వారు అన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కందికట్ల ఎడ్వర్డ్, గంటా సుందర్‌కుమార్, ఇంటి సత్యనారాయణ, మానేపల్లి నాగనన్నబాబు, గుంటి ప్రభు, కృపారాణి, పాలపర్తి జోనా, కరిమూల భాషా సాగి కృషంరాజు, వాసర్ల రాజేష్, దోనె ప్రకాష్, గూడూరి రాధాకృష్ణ, వాసర్ల ప్రవీణ్, వాసంశెట్టి శ్రీనివాస్, చెలంకి గిరి, బొత్స ధర్మ, కత్తుల కృష్ణబాబు పాల్గొన్నారు

జగన్ ప్రభుత్వంలో గడప వద్దకే సంక్షేమం

భీమవరం అర్బన్: సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వంలోనే లబ్ధిదారుల గడప వద్దకే సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. గొల్లవానితిప్పలో గురువారం ఏఎంసీ మాజీ చైర్మన్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పేరిచర్ల మాట్లాడుతూ వైఎస్ జగన్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. దీంతో లబ్ధిదారుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, రాష్ట్ర ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కొప్పర్తి సత్యనారాయణ, సర్పంచ్ చిల్లే వెంకటేష్, కొల్లి పెద్దిరాజు, ఉండవల్లి గణేష్, పెనుమాల నరసింహస్వామి, గంటా సత్యనారాయణ, కొయ్యల గడ్డ శ్రీనివాస్, గుద్దటి సత్యనారాయణ, కొట్టి కుటుంబరావు, సర్పంచ్ కోళ్ల బాలకృష్ణ, తిరుమాని ధనంజయ రాజు, నామన మహేష్, తిరుమాని తులసీరావు తదితరులు పాల్గొన్నారు.


పెదకాపవరంలో హెల్త్ కార్డులను పంపిణీ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్


ఎన్నార్పీ అగ్రహారంలో సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభించిన ప్రజాప్రతినిధులు


భీమవరం ఏడో వార్డులో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు


గొల్లవానితిప్పలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించిన ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు

నిత్యావసరాల విక్రయ వాహనం ప్రారంభం

భీమవరం: సహకార సంఘాల ద్వారా ప్రజలకు నిత్యావసర సరుకుల విక్రయాలు చేయడానికి వెంప సొసైటీ త్రిసభ్య కమిటీ తీసుకున్న నిర్ణయం ప్రశంసనీయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలం వెంప సహకారం సంఘం నాబార్డు సహకారంతో ఏర్పాటు చేసిన ఇంటింటికి నిత్యావసర సరుకుల పంపిణీ చేసే నూతన వాహనాన్ని గురువారం క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. సహకార సంఘాలు రైతులకు విరివిగా రుణాలివ్వడమేగాక సామాన్య ప్రజలకు ఉపయోగపడేలా పనిచేయాలన్నారు. సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ కలిదిండి మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ ప్రజలకు నిత్యావసర సరుకులను మార్కెట్ కంటే తక్కువ ధరకే అందించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే శ్రీనివాస్ సహకారంతో నూతన విధానానికి శ్రీకారం చుట్టామన్నారు. ఇప్పటికే వెంపలో సొసైటీ ఆధ్వర్యంలో సూపర్ మార్కెట్ నడుపుతున్నామన్నారు. నిత్యావసర సరుకుల వాహనాన్ని సొసైటీ పరిధిలో సోమవారం శేరేపాలెం, కొత్తపాలెం, పాతూరు గ్రామాలకు, మంగళవారం పెదగరువు, దిరుసుమర్రు, బుధవారం ముత్యాలపల్లి, వారతిప్ప, గురువారం శ్రీరామపురం, శుక్రవారం వెంప గ్రామాల్లో వినియోగదారులకు అందుబాటులో ఉంటుందన్నారు. అలాగే ఇళ్లల్లోని కార్యక్రమాలకు రూ.10 వేల విలువైన నిత్యావసర సరుకులను కొనుగోలు చేస్తే ఉచితంగా సరుకులను డోర్ డెలివరీ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయనర్సింహరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, సానబోయిన త్రిమూర్తులు, పాలపర్తి కుటుంబరావు, అల్లూరి కృష్ణంరాజు, దాట్ల శ్రీనివాసరాజు, ఫణి రాజు పాల్గొన్నారు.


భీమవరంలో నిత్యావసర సరుకుల విక్రయ వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

సీఎం వైఎస్ జగన్ వెంటే ప్రజలు

- డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు
- ఉండిలో గడపగడపకు మన ప్రభుత్వం

ఉండి: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే ప్రజల ఆశీర్వాదాలు ఉంటాయని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఉండి నాలుగో సచివాలయం పరిధిలో సర్పంచ్ కమలం సౌజన్య, ఉప సర్పంచ్ గొట్టుముక్కల కల్యాణ్‌వర్మ ఆధ్వర్యంలో రెండో రోజు కార్యక్రమాన్ని ఉండి పెదపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు వివరాలు తెలియజేస్తూ బ్రోచర్లను అందజేశారు. అలాగే ఏవైనా సమస్యలున్నాయా అంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ నాయకులకు ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణకు చాలా సంతోషంగా ఉందన్నారు. వైఎస్ జగన్ పాలనలో అందించిన సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయని అన్నారు. ఎందరో నిరుపేదలు, వృద్ధులు, వితంతువులు నిర్భయంగా జీవిస్తున్నారన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీ నాటికి ఠంఛనుగా ఇంటికే పింఛన్ అందిస్తుంటే వారంతా చాలా సంతోషంగా, ధైర్యంగా ఉంటున్నారన్నారు. ప్రజలకు ప్రతిఫలం ఆశించకుండా మంచి చేస్తున్న సీఎం వైఎస్ జగన్ వైపే ప్రజలంతా ఉన్నారన్నారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు, రాష్ట్ర కార్పొరేషన్ల డైరెక్టర్లు గులిపల్లి అచ్చారావు, కొత్రపాటి అనిత, జిల్లా ప్రధాన కార్యదర్శి యేడిద వెంకటేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కరిమెరక మల్లికార్జున, కమతం బెనర్జీ, చిట్టూరి రత్నరాజు, వాసుపల్లి విజయ్‌కుమార్, రాయి సతీష్, అంగర రాంబాబు, శేషాద్రి శ్రీను, బొచ్చా అచ్చారావు, బందెల ప్రమీల, గుండుగొల్లు ఆదాము, చిట్టూరి ఆదాము పాల్గొన్నారు.


ఉండిలో ఓ మహిళకు సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

కట్నం వేధింపులపై కేసు

భీమవరం: అదనపు కట్నం కోసం భర్త వేధిస్తున్నాడంటూ సప్పా కృష్ణనాగశివాని ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ సీఐ అడబాల శ్రీను గురువారం చెప్పారు. భీమవరం రెస్ట్ హౌస్‌రోడ్డుకు చెందిన కృష్ణనాగశివానితో తణుకుకు చెందిన జయశంకర్ ఫణికృష్ణకు 2021లో వివాహమైంది. పెళ్లిలో రూ.లక్ష కట్నంగా ఇవ్వగా ఇంకా కట్నం కావాలంటూ వేధిస్తున్నాడని శివాని పోలీసులకు ఫిర్యాదు చేసింది.

ఖతర్‌లో ఉండి మహిళ మృతి

ఉండి: జీవనోపాధి కోసం పొట్టచేత పట్టుకుని ఖతర్ దేశానికి వెళ్లిన ఉండి పెదపేటకు చెందిన ఓ వివాహిత అక్కడ మృతి చెందిందని ఆదేశం నుంచి అందిన సమాచారంతో ఆ కుటుంబం కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. ఆమె ఎలా మృతి చెందిందనే వివరాలు కూడా తెలియకపోవడం వారిని ఆవేదనకు గురిచేస్తోంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన అద్దంకి ఝాన్సీరాణి (45)కి భర్త పేతురు, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఎనిమిదేళ్ల క్రితం ఉపాధి నిమిత్తం ఖతర్‌కు వెళ్లింది. తరువాత స్వదేశానికి తిరిగి వచ్చి మళ్లీ ఆరు నెలల క్రితం వెళ్లింది. అయితే ఈసారి ఏం జరిగిందో తెలియదు కాని ఆమె మృతి చెందినట్లు అక్కడి యజమానుల నుంచి తమకు సమాచారం అందిందని భర్త అద్దంకి పేతురు తెలిపారు. ఆదేశ అధికారులు కూడా ఝాన్సీరాణి మృతిపై సమాచారం అందించారన్నారు. అక్కడి లాంఛనాలు పూర్తి చేసి నాలుగు రోజుల్లో మృతదేహాన్ని పంపించే అవకాశం ఉందన్నారు. ఝాన్సీరాణి మృతిని జీర్ణించుకోలేకపోతున్నామని గ్రామపెద్దలు తెలిపారు. విషయం తెలుసుకున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు మృతురాలి ఇంటికి వెళ్లి భర్త పేతురును పరామర్శించారు. జీవనోపాధి కోసం వెళ్లి ఝాన్సీరాణి మరణించడం బాధాకరమన్నారు. ప్రభుత్వ పక్షంగా ఝాన్సీరాణి మృతదేహాన్ని స్వదేశానికి త్వరగా రప్పించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. కుటుంబమంతా ధైర్యంగా ఉండాలని ఆయన ఓదార్చారు.


ఉండిలో ఝాన్సీరాణి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న పీవీఎల్ నర్సింహరాజు


ఝాన్సీరాణి (ఫైల్)

భక్తిశ్రద్ధలతో లక్ష పత్రిపూజ

ఉండి: ఉండి రాజులపేటలోని చెన్నమల్లేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం రాత్రి లక్షపత్రి పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పచ్చమట్ల ఉదయ్‌రాజు, అనీష దంపతులు, ఆలయ చైర్మన్ అయినంపూడి రామకృష్ణంరాజు దంపతులు పూజలు నిర్వహించారు. అన్నసమారాధన జరిపారు. ఎంపీపీ ఇందుకూరి హరినారాయణరాజు, ధర్మకర్తల మండలి సభ్యుడు శేషాద్రి శ్రీనివాస్ పాల్గొన్నారు.

విస్సాకోడేరులో..

పాలకోడేరు: విస్సాకోడేరు శివాలయంలో కార్తీక మాసం సందర్భంగా గురువారం లక్ష పత్రిపూజ నిర్వహించారు. ఆలయ చైర్మన్ భూపతిరాజు లక్ష్మణరాజు, శాంతి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు ధన, ధాన్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సర్పంచ్ బొల్లా శ్రీనివాస్, పిన్నమరాజు పృథ్వీరాజు, ఉప సర్పంచ్ కందుల నాగరాజు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

వీరవాసరం: సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పి.రమేష్ సూచించారు. నవుడూరు కేఎస్ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో గురువారం సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సాంకేతిక పరిజ్ఞానంతో జరిగే మోసాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులతో ఏవిధమైన లావాదేవీలు నిర్వహించరాదన్నారు. డ్రైవింగ్ సమయంలో హెల్మెట్ ధరించాలని, మాదక ద్రవ్యాల వినియోగంపై సమాచారం ఇవ్వాలన్నారు. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కేవీడీ ప్రసాద్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వలవల శేషు పాల్గొన్నారు.

'విశ్వకర్మ' లబ్ధిదారుల శిక్షణకు చర్యలు

భీమవరం (ప్రకాశం చౌక్): పీఎం విశ్వకర్మ యోజన పథకం కింద ఎంపిక చేసిన లబ్ధిదారులకు శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ చాంబర్‌లో విశ్వకర్మ యోజన పథకంపై అధికారులతో సమీక్షిస్తూ భీమవరం డీఎస్ఆర్ కాలేజీ, ఉండి ఐటీఐ, తాడేపల్లిగూడెం పాలిటెక్నికల్ కాలేజీ, తణుకు ఎస్‌సీఐఎస్ డిగ్రీ కాలేజీ, నరసాపురం లేస్ పార్క్, పీఎం లంక స్కిల్ హబ్‌లను శిక్షణ కేంద్రాల కోసం సిద్ధం చేయాలన్నారు. సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్స్‌ను నోడల్ అధికారులుగా నియమిస్తామన్నారు. జిల్లాలో ప్రస్తుతం మొదటి దశ దరఖాస్తుల పరిశీలన పూర్తయిందన్నారు. మిగతా దరఖాస్తుల పరిశీలనను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కృష్ణారెడ్డి, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ నాగేంద్ర ప్రసాద్, జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారి కేసీహెచ్ అప్పారావు, డీపీఓ జీవీకే మల్లికార్జునరావు పాల్గొన్నారు.

నేడు ఆరు గ్రామాల్లో వికసిత్ భారత్

భీమవరం (ప్రకాశం చౌక్): జిల్లాలో శుక్రవారం మూడు మండలాల్లోని ఆరు గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ పి.ప్రశాంతి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం భీమవరం మండలం లోసరి, నరసాపురం మండలం చేమకూరివారిపాలెం, తాడేపల్లిగూడెం మండలం చినతాడేపల్లి, మధ్యాహ్నం భీమవరం మండలం దొంగపిండి, నరసాపురం మండలం లింగబోయినచెర్ల, తాడేపల్లిగూడెం మండలం పుల్లయ్యగూడెంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. ఈ యాత్రలో కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను తెలియజేయడమే కాక లబ్ధిదారుల అభిప్రాయాలను తెలుసుకుంటారని, అలాగే అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించి రుణాల మంజూరుకు చర్యలు తీసుకుంటారన్నారు.